యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

PUBLISHED FROM VISAKHAPATNAM

₹ : 5

CHRISTAVANAADU

TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER

Call : 9346960601
9866113513

సంపుటి : 11 సంచిక : 22 2017 జూలై 1-15 పేజీలు : 8

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ. సంవత్సరం

CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
● www.christavanaadu.weebly.com ● www.facebook.com/christavanaadu
● christavanaadu@gmail.com ● christavanadu@gmail.com ● christavanaadu1@yahoo.co.in


**Living Word Theological College**

*Admissions are in progress*

Contact for more information and for prospectus at office :
# 101, YMCA Complex,
S.D. Road
Sec'bad - 3. T.S.
040-27804433



Director : Dr.Dhana Raju Kota




క్రీస్తుకి పూర్వం ఓ భక్తుడు దేవున్నిలా వేడాడు.

దేవా, ఆకాశముకంటె అత్యున్నతుడవుగా నిన్ను కనపరచుకొనుము. నీ ప్రభావము సర్వభూమిమీద కనబడనిమ్ము ★ ఇది ఆ భక్తుని ఆశ! **'ఆశగల ప్రాణమును ఆయన తృప్తిపరచియున్నాడు'** ★ దేవుని బాస లోకాన యేసు రూపాన నెరవేరిందనుట మన సువార్త సేవలో ఓ భాగం. అదెలాగో, యేసు ఎలా అత్యున్నతుడో చదవండిమరి.

'అత్యున్నతుడు' ఈ పదం వింటే దాని అర్ధాన్ని బట్టి అలాంటి వాడు ఎవరైనా ఉన్నారాయన్న ప్రశ్న ఉత్పన్నంగావాలి.. ఆలోచింపజేయాలంటారు పెద్దలు. 2 లో



జీవితంలో ఎవరేం చెప్పినా అవి సలహాలే. కాని, గురువు చెప్పారంటే అది శాసనం.
- డా.చాగంటి కోటేశ్వరరావు



దేవుని కార్యాలు మనలో జరుగుతుంటే సమస్యలు క్లియరవుతుంటాయి. జరగకపోతే పెరుగుతుంటాయి.
- బ్రదర్ కె.రత్నకుమార్
గుంటూరు



పెద్దరికమంటే పదిమందిని శాసించే అధికారం కాదు. పదిమందికి అండగా నిలిచే ఆనందం.
- ప్రభాస్,
'మిర్చి' సినిమాలో

## ఇక పూర్తిగా... ప్రభు సేవలోనే..!



గొంపాన మాత్యూపీటర్ - ఈ పేరు ఎరుగని బాప్టిస్టునాయకులు ఉత్తరాంధ్రలో ఉండరన్న సాక్ష్యం కలిగున్నవారు. విశాఖ బాప్టిస్ట్ సంఘాల్లో ఒకటైన 'కల్వరి బాప్టిస్ట్ చర్చ్'లో ఎన్నో ఏళ్లగా బహుముఖ సేవలందిస్తూనే ఉన్నారు. ప్రభుత్వోద్యోగిగా ఉంటూ సంఘానికి అనితర సేవలందించారు మేత్యూపీటర్ అంటారా సంఘస్తులు. సంఘాల్లో ఏలాంటి సమస్యలొచ్చినా.. నేనున్నా అంటూ భరోసానిస్తారు. ఇవేగాక విశాఖ వైయంసిఏలోను, 'వాల్తేర్ సెమెట్రీ'లో రకరకాల సేవలందిస్తూనే ఉన్నారు. వీరు సెక్రటరీగా ఉన్నప్పట్నుంచి ఇప్పటి వరకూ 'వాల్తేర్ సెమెట్రీ' నవ నిర్మాణాలకు నోచుకుంటూ.. నూతన ఆలోచనలతో క్రైస్తవ సమాజానికి సేవలందిస్తూనే ఉంది.. ఉంటుంది అంటుంటారు విశాఖ క్రైస్తవులు. పదవీ విరమణ తర్వాత అంతకు మించిన సేవలను విశాఖ క్రైస్తవులు మేత్యూపీటర్ నుంచి ఆశిస్తున్నారు. ప్రభుత్యోద్యోగిగా మంచి సాక్ష్యం కలిగి పదవీ విరమణ చేసిన మేత్యూపీటర్ ఇకపై తన జీవితాన్ని క్రైస్తవ సమాజ అభివృద్ధికై మరింత వినియోగించాలని పలువురు కోరుతున్నారు.

## 'వెలుగు దూత' ఎవరు?

'క్రైస్తవనాడు' గత పేపర్లలో వచ్చిన వెలుగుదూత ఎవరన్నదానికి చాలా మంది స్పందించారు.. వారి అభిప్రాయాల్నీ తెలిపారు. వాటినిబట్టి వాక్యంలో వారికున్న ఆసక్తి బయల్పడింది. అందుకు దేవునికి స్తోత్రము చెల్లిస్తూ.. వారందరికీ మా వందనాలు తెలుపుతున్నాం.

'వెలుగుదూత' ఎవరన్న ఆర్టికల్ 'క్రైస్తవనాడు'లో వచ్చేందుకు కారణం - పాస్టర్ సామ్యూల్ తాటికొండ. వీరు 'బర్న్ ఎన్ షైన్' పేరుతో విశాఖలో సంఘాన్ని నడిపిస్తున్నారు. వాక్యమంటే చాలు.. ఆయన ఎంతో ఉప్పొంగిపోతుంటారు. **(మిగతా 7లో)**



పాస్టర్ సామ్యూల్ తాటికొండ

## ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ (విశాఖ) లో వర్గ పోరు

- ❑ గత కొన్నేండ్లగా అంతర్లీనంగా ఉన్న అసంతృప్తి.. లావాలా పెల్లుబికిన వైనం!
- ❑ పోలీస్ స్టేషన్ నుంచి కోర్టుకెళ్లిందీ గొడవ!!
- ❑ ఏం జరగనుందో అన్న మిమాంశలో కొట్టుమిట్టాడుతున్న వైరి వర్గాలు
- ❑ దీనంతటికీ కారణం - సంఘంలో అగ్రపీఠాలకై జరిగే ఆధిక్యతాపోరే అంటున్న ఆ సంఘ విశ్వాసులు.. విషయం విన్న విశాఖ క్రైస్తవులు.. నాయకులు.

**తెరారాధన(?)లతో తెలుగు రాష్ట్రాల్ని ముంచెత్తుతున్న బోధకులు...**

## భ్రష్టులా లేక కాపర్లా?! (రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో)

## బిషప్ ఎం.మోహనరావు దంపతుల ప్రార్థనలతో సంఘ ప్రతిష్ట!




**గొట్టిపల్లి, విశాఖ జిల్లా :** క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్ తరపున బిషప్ ఎం.మోహనరావు గొట్టిపల్లిలో సిసిక్యూసి సంఘం ప్రారంభించారు. పరిసర ప్రాంత పాస్టర్లు, సంఘ విశ్వాసులు తదితరులెందరో పాల్గొన్నారు. బిషప్ ఎం.మోహనరావు వాక్యోపదేశం చేసారు. వారి శ్రీమతి ప్రార్థన చేసారు. (మిగతా 5లో)


## క్రైస్తవ, ముస్లిం నాయకుల సంఘటితం!



**విజయనగరం :** 'సంఘ మిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ పర్యవేక్షణలో స్థానిక 'సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ సంఘం'లో క్రైస్తవ, ముస్లిం నాయకులతో ఓ సమావేశం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కొన్ని ధోరణులవల్ల మైనారిటికు అపార నష్టం జరుగుతోందని వారు తమ అభిప్రాయాలను వ్యక్తపరచారు. ఆఖరుకి తినే తిండి విషయంలోనూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ధోరణి తమకు ఆక్షేపనీయమన్నారు. **(మిగతా 5లో)**

## ఊరును కలచివేసి.. కదిలించిన విషాదం!

**◆ ఉత్తరాంధ్ర బాప్టిస్ట్ నాయకులు టిడియస్ కుమార్ అల్లుడు నవీన్‌బాబు హఠాన్మరణం!**



పెయ్యల నవీన్‌బాబు

**యలమంచిలి, విశాఖ జిల్లా :** గత నెల 20వ, తేదీన పి.నవీన్‌బాబు గుండెపోటుతో హఠాన్మరణం చెందారని తెలిసింది. ఆయన జ్ఞాపకార్థం ఏర్పాటు చేయబడిన కూడిక 28వ, తేదీన జరిపారు కుటుంబీకులు. యవ్వనంలోనే అనూహ్యరీతిన జరిగిన ఆయన మరణం "ఊరికి ఊరునే కలచివేసి కదిలించింద"ని కూటమికి హాజరైన జనాన్ని చూస్తే తెలిసింది.

మత, కుల బేధం లేకుండా పెద్దా, చిన్నా తారతమ్యం లేకుండా పాల్గొన్న వారందరిలోను విషాదఛాయలు ప్రస్ఫుటమయ్యాయి. కార్యక్రమం జరుగుతున్నంతసేపూ ప్రతివారూ నవీన్‌బాబు ఆప్యాయత, ఆదరాభిమానాలను గుర్తుచేసుకుంటూనే ఉన్నారు. చిన్న వయసులోనే నవీన్‌బాబు అవసరం దేవుడికొచ్చిందాయని బాధపడ్డారెందరో! **(మిగతా 5లో)**

## ఆలివర్ రాయి నేతృత్వంలో రాష్ట్రస్థాయి సదస్సు

**వైయంసిఎ, విశాఖ :** స్థానిక వైయంసిఎ హాల్‌లో రాష్ట్రవ్యాప్త సేవకుల సదస్సును జరిపారు ఆలివర్ రాయి. దీన్లో విశాఖ మరియు తదితర తదితర జిల్లాల నుంచి పాస్టర్లు హాజరై ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశాన్ని తెలుసుకోడానికే తాము వచ్చామని తెలిపారు.. ఒకరితో ఒకరు చర్చలూ జరుపుకున్నారు. ఆలివర్‌రాయి నేతృత్వం వహించిన ఈ సదస్సులో ప్రస్తుతం క్రైస్తవ్యానికి మనమెలా సహకరించగలమన్న దానికే ప్రాముఖ్యతనిచ్చారు. క్రైస్తవ్యంపై రకరకాలుగా బురదజల్లడమేగాక, దాడులు సహితం జరిపేందుకు వెనుకాడ్డం లేని పరిస్థితి కనిపిస్తోంది. **(మిగతా 6లో)**




**బైబిల్ ( BIBLE ) అని అంటున్నారు అనేకులు! ఈ పిలుపు తప్పుకాదా?!**
(వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'లో)

**భార్యను విడిచినవాడు క్రైస్తవుడే కాడు!**
విశ్వాసులూ ! మీ బోధకుని పరిస్థితేంటి?!
వాక్యానుసార వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో -బ్రదర్ వైకెయార్

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచిస్తే చాలా మందిని గురించి వారే అత్యున్నతులనిపిస్తుంటుంది. దేశాలిస్తున్న బిరుదులను బట్టి చూస్తే ప్రతీ దేశంలోను అత్యున్నత బిరుదు పొందిన వారెందరో ఉండొచ్చు. వారిలో ఎవర్ని అత్యున్నతుడనగలం? మన దేశంలో 'భారతరత్న' అత్యున్నతమైనది. దాన్ని పొందినవారి సంఖ్య ఎక్కువే. వారిలో ఎవర్ని అత్యున్నతుడనగలం? ఎవరో ఒకర్ని అనలేం.. అనకూడదు కూడాను! బిరుదులన్నవి చాలా విషయాల్లో ఉన్నాయి. సినిమాలకొస్తే – ఆస్కార్, సైన్స్ ప్రకారం 'నోబెల్' తదితర బిరుదులెన్నో ఉన్నాయి. అవి పొందిన వారిని ఆ సంవత్సరానికి గొప్పగానే భావిస్తాం. వారిలోను ఎవరో ఒకర్ని అత్యున్నతుడనలేం. అంతటా అన్నిటా అత్యున్నతుడనదగిన వాడు, అలా పిలువబడే అర్హతున్నవారు ఆధ్యాత్మికతలోనే ప్రపంచానికి దొరుకుతారు. ఆధ్యాత్మికులందరూ 'అత్యున్నతుడు' అంటూ మిగతా వారికి పరిచయం చేసేది దేవున్నే. **"ఆకాశమహాకాశములు సహితము నిన్ను పట్టజాలవు"★** అని హోలీ బైబిల్లో మరోభక్తునిచే కొనియాడబడిన దేవుడు లోకానికే కాదుగాని సమస్త సృష్టికి 'అత్యున్నతుడు' అన్నదే ఆధ్యాత్మికుల బోధ.





క్రీస్తుకు పూర్వం వేడిన తన భక్తుని కోరికను యేసు రూపాన తీర్చారు దేవుడు.

ఆధ్యాత్మిక ధోరణిని బట్టి ప్రపంచంలో దేవుళ్లుగా చెప్పబడిన వారందర్లోను ప్రత్యేకత కలిగిన వ్యక్తి యేసుక్రీస్తేనన్నది నిజం. ఆయన చరిత్ర కలిగున్నవారు. చరిత్రకే ఆధారభూతుడు. జీవన విధానంలో పాపమెరుగని పరిశుద్ధుడు. లోకంలో ఓ కుమారుడు ఎలా జీవిస్తే తల్లిదండ్రుల జన్మ ధన్యమౌతుందంటారో అలా జీవించి చూపిన వారే యేసు. బాల్యం నుంచి యవ్వనం వరకే కాదు తన జీవితం ముగిసే వరకు ఆయన జీవనశైలి లోకానికి మాదిరి చూపుటలో అత్యున్నతంగానే కనబడుతుంది. ప్రపంచానికి సందేశాలిస్తే ఏం లాభం? ఆయనకు ముందు, ఆయన తర్వాతి తరంలోను ఎందరో పుట్టారు సందేశాలిచ్చారు. కాల గర్భంలో కలసిపోయారు. యేసు సందేశాలిచ్చుట మాత్రమేగాక తన జీవన విధానంలో వాటిని ఆచరించి చూపారు. నోట చెప్పింది చేతల్లో చూపుట ఎంత కష్టతరమో ప్రయత్నిస్తే తెలుస్తుందన్నది పెద్దలమాట. తాను చెప్పిన, తనకంటే ముందే ప్రవక్తలచే చెప్పబడిన దైవాజ్ఞలను ఆచరించి చూపుటలో యేసే "అత్యున్నతుడు" అన్నదానికి చరిత్రే సాక్ష్యం.

(మిగతా తదుపరి 'క్రైస్తవనాడు'లో)

**తె**లంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి రచనలు ఇకపై వరుసగా అందించనున్నాం – ఎడిటర్

**'అపొస్తలుల కార్యములు' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



# అపొస్తలుల కార్యములు.. ఓ వివరణ!

**అ**పొస్తలుల కార్యములను లూకా వ్రాసాడు. ఈ గ్రంథము మరియు లూకా సువార్తను కూడ ఘనత వహించిన థీయోఫీలా అను వ్యక్తి పేరట వ్రాసినట్లు అపొ.కా.1:1-2 మరియు లూకా 1:1-4 వచనములలో గ్రహించగలము. రోమీయులు క్రీ.శ.70 లో దేవాలయమును పడగొట్టుట గురించి ఈ గ్రంథములో వ్రాయబడలేదు కనుక క్రీ.శ. 70 కి ముందుగానే ఈ గ్రంథము వ్రాయబడింది. బైబిల్ పండితులు ఈ గ్రంథము దాదాపు క్రీ.శ.61 సంవత్సరములో వ్రాయబడినదని అభిప్రాయపడుచున్నారు. లూకా తన సువార్త వివరములన్ని ఇతరులయొద్ద పరిష్కారముగా తెలుసుకొని వ్రాసాడు. కాని, అపొస్తలుల కార్యములు మరియు అతని ఇతర దిగువ బైబిల్ పత్రికలు పరిశీలించినప్పుడు లూకా పౌలుతో తోటి పరిచారకుడై యుండెను కనుక అప్పటి కార్యములు అతనికి పౌలుతో జతపని వాడైనందున తెలిసి యుండెను కనుక తాను స్వయముగానే వ్రాసాడు.

2. ఫిలోమోను 24వ వచనములో పౌలుతో లూకా జతపనివాడని వ్రాయబడియున్నది.

3. కొలస్సీ 4:7-14లో పౌలు జతపనివారి పేర్లు గురించి వ్రాయబడియుండగా, కొలస్సీ 4:14 నందు లూకా ప్రియుడైన వైద్యుడు అని వ్రాయబడియున్నది కనుక ఇతను పౌలుతో జతపనివాడు.

4. లూకా వైద్యుడు అయినను బైబిలులోని లూకా గ్రంథము మరియు అపొస్తలుల కార్యములు గ్రంథములు ఆయన వ్రాయ గలిగినాడు. నేడును విశ్వాసులు తాము అపొస్తలులము లేదా సంఘ కాపరులము కాము కదా అని భావించక లూకా వలే సువార్త సేవలో జతపనివారిగా ఉండాలి.

5. ఇట్లు స్తెఫెను కూడ అపొస్తలుడు కాకుండ సామాన్య విశ్వాసి అయినను విశ్వాసముతోను, పరిశుద్ధాత్మతోను నిండుకొని దేవుని వాక్య జ్ఞానమును కూడ నిండుగా పొందుకొనినవాడు. దేవుడు తన పరిచర్యలో సూచక కార్యములు, మహత్కార్యమును జరిగించాడు. నేడును విశ్వాసులు వారు సామాన్యులైనను విశ్వాసముతోను, పరిశుద్ధాత్మతోను, వాక్య జ్ఞానముతోను నిండుకొనినవారై ఉండాలి (అపొ.కా.6:5, 8-15, 7:1-60).

7. పురుషులైన విశ్వాసులను దేవుడు తన పరిచర్యలో వాడుకుంటాడు అని మాత్రం కాకుండా అపొస్తలుల కార్యముల గ్రంథములో స్త్రీలను కూడా తన సేవలో వాడుకున్నాడు (అపొ.కా. 1:14, 2:17-18, 9:36, 18:26, 21:9).

8. అపొస్తలుల కార్యములలో కొర్నేలి అను అన్యజనుని కూడ దేవుడు వాడుకున్నాడు (అపొ.కా.10:1-8). యూదులు అన్యజాతి వారితో సహవాసము చేయరు (అపొ.కా. 10:28). కొర్నేలి తన ఇంట తన బంధువులను స్నేహితులను సమకూర్చాడు (అపొ.కా.10:22-24). పేతురు అచ్చట వాక్యము ప్రకటించుచుండగా వారంత వాక్యమును అంగీకరించి, పరిశుద్ధాత్మను పొందుకొని, ఆ తదుపరి బాప్తిస్మము పొందారు (అపొ.కా.10:44-48). కనుక అపొస్తలుల కార్యముల గ్రంథములో లూకా, స్తెఫెను, ఫిలిప్పు వంటి సామాన్యులను, స్త్రీలను మరియు అన్యజనులను కూడ తన సేవలో వాడుకుంటాడని నేర్చుకోగలము.

9. 2 తిమోతి. 4:7-11 వచనముల ప్రకారము అపొస్తలుల కార్యముల గ్రంథకర్త అనగా లూకా, పౌలు యొక్క చివరి దినములలో కూడ పౌలుతో ఉండెను.


10. అపొస్తలుల కార్యములు 16:10, 20:5-15, 21:1-18 వచనములలో ఈ దిగువ మాటలు గమనించగలము.

'మేము' 'మాకొరకు' 'మాతో' 'గడిపితిమి' 'వచ్చితిమి' 'బయలుదేరితిమి' 'దిగితిమి' 'మేమెక్కడ' మొదలగు మాటలు.

అపొస్తలుల కార్యముల గ్రంథకర్త అగు లూకా ఈ పై మాటలు వ్రాసాడు. అనగా లూకా పౌలుతోను, ఇతర సేవకులతోను ఒక జతపనివాడిగా దేవుని సేవలో పాల్గొన్నాడు.

**పాఠము : మనము అపొస్తలులము కాకుండ సామాన్యులమైనను ఇతర సేవకులతో కలసి (టీం స్పిరిట్‌తో) దేవుని సేవలో పాల్గొనాలి.**

# అది లేకపోతే.. దిగజారినట్లే!


రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

**యు**ద్ధంలో మరణించిన తమ కుమారుని జ్ఞాపకార్థం ఓ వృద్ధ తల్లితండ్రులు చర్చిలో కానుకలు వేశారు. ఈ విషయాన్ని ఒక జంట చర్చించుకుంటోంది. 'మన కొడుకు పేరిట కూడా దేవునికి కానుకలు వేద్దామా?' అన్నాడు భర్త. 'ఎందుకు? మనవాడు బతికే ఉన్నాడుగా'! అంది భార్య. 'అందుకే వేద్దామన్నాడు' ఆయన. దేవునికి కృతజ్ఞత చెల్లించడానికి ప్రతి ఒక్కరికీ.. ప్రతి రోజూ.. ఎన్నో కారణాలున్నా.. ఒక్కసారి కూడా కృతజ్ఞత చెల్లించడానికి పూనుకోము. బైబిలు కాలంలో కుష్ఠ మహా భయంకరమైన వ్యాధి. అది సోకిన వారిని సమాజం నుంచి వెలివేసేవారు. కుటుంబం, స్నేహితుల నుంచి విడదీసి ఊరిలో నుంచి బహిష్కరించేవారు. అరణ్యాల్లో అందరికీ దూరంగా జీవిస్తూ.. ఆకలికి అలమటిస్తూ చూసేవారు లేక.. కుష్ఠ రోగులు దుర్భరంగా జీవచ్ఛవాలుగా కాలం గడిపేవారు. అలాంటి పదిమంది కుష్ఠ రోగులు.. అటుగా వెళ్తున్న యేసుప్రభువుని చూసి తమను కనికరించాల్సిందిగా కేకలు వేశారు. 'మీరు వెళ్లి యాజకులకు కనబడండి' అని ప్రభువు వారికి చెప్పగా, వారు తిరిగి వెళ్తుండగా బాగయ్యారని బైబిలు ప్రస్తావించింది. అలా బాగైన పదిమందిలో తక్కువ జాతి వాడుగా ఎంచబడే.. ఒక సమరయుడు మాత్రమే మళ్లీ ప్రభువు దగ్గరకి వచ్చి ఆయన పాదాల మీద పడి కృతజ్ఞత ప్రకటించుకున్నాడు. యేసు అతని విషయంలో ఆనందించాడు. కానీ, **'మిగిలిన తొమ్మిది మంది ఎక్కడున్నారు?'** అని అడిగాడు (లూకా 17:11-19).

మనిషిని అన్ని విధాలా దిగజార్చేది 'కృతజ్ఞతా రాహిత్యమే'! దేవుని పట్ల తోటి మానవుల పట్ల కూడా కృతజ్ఞత కలిగి ఉండాలన్నది దేవుని అభిమతం. అవసరం తీరిన వెంటనే కలిగే 'కృతజ్ఞతాభావం' క్రమంగా ఆవిరైపోయి కొన్నాళ్ళకు పూర్తిగా అదృశ్యమైపోతుంది. చేసిన మేలు మర్చిపోవాలి. కాని, పొందిన సాయం ఎన్నడూ మర్చిపోవద్దన్నది ప్రభువు చేసిన బోధల సారాంశం. దేవుని సాన్నిహిత్యం, సావాసాలలో ఎదుగుతున్నారని అనడానికి దినదినం మనలో 'కృతజ్ఞతాభావం' పెంపొందడమే నిజమైన సూచన. కనిపించే మానవుల విషయంలో కృతజ్ఞత చూపలేనివాడు, కనబడని దేవుని పట్ల చూపుతాడని అనుకోవడం భ్రమ!! చర్చిల్లో కానుకలు వేసేవారు కూడా దేవునికి కానుకలు ఇచ్చేవారు కాదు. తాము దాతలమని డప్పుకొట్టుకోవడానికి ఇచ్చేవారే' ఎక్కువుంటారు.

'ఒకవ్యక్తి నాకు చేశాడ'ని గ్రహించిన విశ్వాసి.. జీవితంలో మొదట అణకువ, ఆ తర్వాత కృతజ్ఞతాభావం విస్తరిస్తుంది. సాయం పొందిన వ్యక్తిలో 'అతిశయం' చెలరేగకుండా అది నియంత్రిస్తుంది. అలా నమ్రత, విధేయత, సాత్వికత్వం వంటి అనేక సుగుణాలకు 'కృతజ్ఞత' తావిస్తుంది. అలాంటి 'విశ్వాసి జీవితం' సమాజంలో ఇతరులకు ఆశీర్వాదకరంగా పరివర్తన చెందుతుంది. కానీ, కృతజ్ఞత లేని వాడిది జంతువు కన్నా హీనమైన బతుకవుతుంది. జంతువులకు ఎంతసేపూ మేత కావాలి. అది వేసేవాడితో దానికేం సంబంధం ఉండదు. పొందడం తప్ప ఇవ్వడం తెలియని స్థితికి, ఏడ్వడం తప్ప నవ్వడం తెలియని అధ్వానపు స్థాయికి 'కృతజ్ఞతారాహిత్యం' దిగజార్చుతుంది.



◆ తిరుపతిలో ఉంటున్న డా.హేమలత విమర్శలు.. క్రైస్తవ్యానికి మేలా.. కీడా?
◆ వేదాల్లో క్రీస్తు అంటూ అవే వేదాల్ని విమర్శిస్తున్నారా? – బ్రదర్ వైకెయార్
(రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో)

<u>లోకోక్తి</u> : తెలియని విషయాలను అడగడం అవమానకరం అనుకోవడం అజ్ఞానమే. - ఎమర్సన్

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



బ్రదర్ వైకెయార్ (హోలీ బైబ్లిసిస్ట్)

# సామర్థ్యం.. సద్వినియోగం

ప్రతివారు తమ సామర్థ్యత సద్వినియోగమవాలని కోరుకుంటారు. సద్వినియోగమైతే కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయన్నదే దానికి్కారణం. కీర్తి ప్రతిష్ఠలు తమ బ్రతుకులను లోకాన అత్యున్న స్థానానికి తీసుకెళ్లేందుకు ఉపకరిస్తాయని అనేకులు నమ్ముతారు. ఏదైనా సంపాదించుట ఎంతకష్టమో దాన్ని కాపాడుకొనుట మరింత కష్టమన్న వారూ లేకపోలేదు. తమకున్న సామర్థ్యాన్ని సక్రమంగా వినియోగించుకోలేనివారే లోకాన చతికిలబడతారు. మరికొందరైతే తమకున్న సామర్థ్యం తమకేగాక మరెవరికీ ఉపయోగపడేట్లుండరు. ఇది చాలా దౌర్భాగ్యస్థితి. అట్టివారు జీవితంలో దినదినానికి తామెంత దిగజారిపోతున్నామో కూడా గుర్తించరు. క్రైస్తవుల్లో చాలామంది హోలీ బైబిల్లోగల సంగతులను మరింత తెల్సుకొనేందుకు రకరకాల కాలేజీలు, యూనివర్సిటీల పేరున వెలసిన వాటిలో చేరుతుంటారు. ఏదో అయిందనిపిస్తుంటారు. వారు ఓ సర్టిఫికెట్ వీరికిస్తారు. అంతటితో సరి. సర్టిఫికెట్స్ 'లోకాన' దేనికీ పనికిరావు. ఎందుకంటే అవిచ్చే ఎన్నో సంస్థలకు విలువే ఉండదు. కొన్నిటికి ఉన్నాయన్నా అవి 'సంఘాల్లో' పనిచేస్తూ 'జీతాలు' తీసుకొనేందుకే తప్ప మరిదేనికీ పనికిరావు. అది కూడా ఆ సంఘ పెద్దల దయాదాక్షిణ్యాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇలా ఎందరో సేవకులన్పించుకుంటున్నవారు ప్రతి ప్రాంతంలోనూ ఆయా సంఘాల్లో కన్పిస్తారు. వారికున్న 'సామర్థ్యం' ఎవరికి ఉపయోగపడినట్లు? సామర్థ్యం ఉపయోగపడుటన్నది ఒక్క సేవకుల జీవితాల్లోనే కాదు 'క్రైస్తవుల్లో' అందరికీ వర్తిస్తుంది. ప్రతివారు తమకున్న 'సామర్థ్యం' దేవునిలో ఏపాటి సానబెట్టబడుతుంది? లోకానికి ఎంతగా ఉపకరిస్తుంది? అన్నది చూచుకొంటుండాలి. ఎందుకంటే.. మనకు సామర్థ్యమనుగ్రహించువారు దేవుడే అని హోలీ బైబిలంటోంది.

**ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను. ఒకడు ఉపచారము చేసినయెడల 'దేవుడు అనుగ్రహించు సామర్థ్యము నొంది' చేయవలెను.** ★

దైవచిత్తానుసారంగానే మనకున్న 'సామర్థ్యం' లోకానికి వెల్లడవాలి. అనేకులను దేవుని చెంతకు నడపాలి. దేవునిలో మన బ్రతుకు లోకానికి కడవరకూ సద్వినియోగమవాలి. అనేకులకు మాదిరియై ఆదర్శవంతంగావాలి.

**(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



దేవుడు తన సంకల్పం ప్రకారం నరులను భూమి మీద చేసి వారికి ఏవి కావాలో వాటిని ముందుగానే సిద్దపరిచారని మనం నమ్ముతున్నాం. అలాగే అబ్రహాము విషయంలో కూడా నీవు అనేక జనములకు తండ్రివి అగుదువని దేవుడు పలికారు. వారు బ్రతికున్న కాలంలో వారు ఆ మాటయొక్క నేరవేర్పును సంపూర్ణంగా చూడలేక పోయారన్నది సత్యదూరం కాదు. దేవుడు మాట తప్పని వాడు కాబట్టి తప్పక తన మాటను అబ్రహాము యెడల నేరవేర్చారు. నీకు బిడ్డ పుడతారని చెప్పిన దేవదూతలను శారాయి చూచి నవ్విందని హోలీ బైబిలునందు చూడగలం. గాని పిల్లలు పుట్టేందుకు యౌవ్వనం వృద్ధాప్యం అనేవి దేవునికి అసలు అడ్డురావని వారు గుర్తెరగలేదు. దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చుటకు ఏదైనా చేయ సమర్థులని గ్రహించుటే గొప్ప సంగతి.

అబ్రహాము దంపతులు తమకు పుట్టిన బిడ్డను దేవునిలో పెంచారు. అప్పటికే అబ్రహాముకు వృద్ధాప్యంలో ఉన్నాడు. దేవుడు నా గర్భంనుండి అనేక మంది జనంగాన్ని తయారు చేస్తారని చెప్పిన దేవుని మాట అబ్రహాముకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందనుట నిర్వివాదాంశం. అది ఆయన ఊహించిన సంభవం కాదు. దేవుడు పుట్టిన ఒక్క బిడ్డను ఇచ్చేయమన్నప్పుడు అదేంటి దేవుడు ఇచ్చేయమంటున్నారు మరి అనేక జనంగాన్ని రప్పిస్తానన్నారు కదా మరి దేవునికి ఈ కోరికేంటి అన్న సంశయం అబ్రహాములో మనము ఏకోశాన చూడలేము. కాబట్టే ఈ లోకంలో మనందరికి (విశ్వాసులకు) తండ్రిగా ఓ గొప్ప స్థానాన్ని దేవుని వలన అబ్రహాము పొందగలిగాడు.

దేవుడు బిడ్డను బలి ఇమన్నప్పటికి శారాయి ద్వారా ఒక బిడ్డకు తండ్రిగా ఉన్న అబ్రహాము దేవుని మాటకు లోబడ్డాడు కాబట్టే దేవుడు ఆయనను అనేక జనములకు తండ్రిగా చేసారు. అందునుబట్టి ఆయన అనేక జనములకు తండ్రిగా మన బోటి వారిచే పిలువబడుతున్నాడు.

**తాను విశ్వసించిన దేవుని యెదుట, అనగా మృతులను సజీవులుగాను చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడునైన దేవుని యెదుట, అతడు మనకందరికి తండ్రియైయున్నాడు** ★

పై దేవుని వాక్యం అబ్రహాముకు అనేక తరాల తర్వాత యేసు క్రీస్తు తదనంతరం వ్రాయబడినదిగా హోలీ బైబిల్లో చదువుతున్నాం. అంటే అప్పటి వాగ్దానాన్ని దేవుడు మరోసారి యేసుక్రీస్తు శిష్యుడైన పౌలుచే అప్పటి తరము వారికి గుర్తుచేసారు. దేవుని వలన అబ్రహాముకు కలిగిన ఆ ఘనత లోకంలో నాటి నుండి నేటి వరకే కాదు గాని ఈ యుగాంతం వరకు ఉంటుంది. ఈ ఆశీర్వాదం లోకాంతం వరకు అబ్రహాముకు ఉంటుందనుట మన హృదయాలను ఎంతో ఆనందింపజేయాలి.

**దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు** ★

దేవుడు అబ్రహాము కుమారుడితో ఒక వంశాన్నే ఏర్పరిచారు. చివరకు దేవుడు తనను పరిచయం చేసుకోడానికి కూడా వారి పేర్లను వాడుకున్నారు. అదేమనగా... నేను అబ్రహాము ఇస్సాకు యాకోబు దేవుడను అని లేఖనాల్లో వ్రాయించిన దేవుని మనస్సును చూడగలం. దేవునికి వారి పేర్లను వాడుకొనే అవసరతే లేదు. కాని వారి పేర్లను వాడుకున్నారంటే వారి జీవితంలో దేవునికి వారు ఇచ్చిన గౌరవం, విలువ అంతటిది. ఇది మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మన జీవితాల్లో దేవుని మాటకు లోబడి ఆచరించాలి.

**కుమారుల కుమారులు వృద్ధులకు కిరీటము.**
**తండ్రులే కుమారులకు అలంకారము.** ★

చూసారు కదా దేవుని లేఖనం. ఆయన మనకు తండ్రి. ఆయనే మనకు అలంకారముగా ఉండాలే గాని ఈలోకంలో ధనం, హోదా, పేరు, పలుకుబడి కాదు. ఆయన అలంకారముగా ఉంటే లోకంలో ఎవరికీ లేని ఘనతను మనకు ఇస్తారన్నది గుర్తించండి. దేవునిలో ఎదిగేందుకు లేఖనాలను ధ్యానించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# అభిషేకము యొక్క పరిచయము

"అవి అతిపరిశుద్ధమైనవిగా ఉందునట్లు వాటిని ప్రతిష్ఠింపవలెను. వాటిని తగులు ప్రతి వస్తువు ప్రతిష్ఠితమగును. మరియు అహరోనును అతని కుమారులును నాకు యాజకులై యుందునట్లు నీవు వారిని అభిషేకించి ప్రతిష్ఠింపవలెను" (నిర్గమ 30:29,30). కనుక అభిషేకమును గూర్చి అధ్యయనం కొరకు ముందుకు సాగుదాం.


బిషప్.ఎం.ఎ.పాల్

అభిషేకము పొందుకొనవలెనను కుంటే క్రీస్తు శరీరమును సంఘములో నీ యొక్క స్థానమేమిటో తెలుసుకొని తీరాలి. **"కాబట్టి, మీరు సమాధానమను బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించును, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణవినయముతోను సాత్వికముతోను నడచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బలిమాలుకొనుచున్నాను. శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మమొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా, ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు. అయితే మనలో ప్రతివానికిని క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణము చొప్పున కృప ఇయ్యబడెను"** (ఎఫెసీ 4:1-7). దేవుడు అనుగ్రహించిన కృపావరమును పొందుకొని సరిగ్గా ఉపయోగించుటకు అభ్యసించాలి. మరొక విషయమేమనగా ప్రేమయందు ఐక్యత కలిగి ఉండాలి. సంఘములో ఐక్యత కలిగియుండినట్లయితే అభిషేకము ఒకరినుండి మరొకరి మీదికి ప్రవహించుటను అనుభవించగలము. ఒకవేళ ఆ ఐక్యత లోపించినట్లయితే అభిషేకము ద్వారా దేవుడే నియమించిన స్థానమును కోల్పోవవచ్చును.

తలమీద ప్రోక్షింపబడిన ఆ అభిషేకతైలము ప్రతి అవయవమును తాకుతూ క్రిందివరకు పారుతున్న ఆ తైలము నీవుండవలసిన స్థానములో ఉన్నట్లయితే నీ మీద ప్రవహిస్తూ నీగుండా కూడా ప్రవహిస్తూ దేవుడు ఆయన పనిని తుదముట్టించుటకు ముందుగానే నీకప్పగింపబడిన పరిచర్యను తెలియజేస్తుంది. **"సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము! అది తలమీద పోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని అంగీల అంచువరకు దిగజారిన పరిమళ తైలమువలె ఉండును. సీయోను కొండమీదికి దిగివచ్చు హెర్మోను మంచువలె ఉండును. ఆశీర్వాదమును శాశ్వతజీవమును అచ్చటనుండవలెనని యెహోవా సెలవిచ్చియున్నాడు"** (కీర్తన 133:1-3).

1వ సమూయేలు గ్రంథం 16వ అధ్యాయములో దేవుని యొక్క అభిషేకము ఎలాగు నిరూపించబడెనో మూడు రకములుగా మూగ్గురు వ్యక్తుల జీవితాలలో చూడగలము.

<u>మొదటిరకము వ్యక్తులు :</u> వీరు నిపుణులు, నిష్టాతులు, తలాంతులు కలిగిన వారు, విద్యాధికులు కానీ దేవునిచేత అభిషేకించబడిన వారు కారు. **"అప్పుడు యేసు - చూచుకొనుడి, పరిసయ్యులు సద్దూకయ్యులు అనువారి పులిసిన పిండిని గూర్చి జాగ్రత్తపడుడని వారితో చెప్పెను. కాగా వారు - మనము రొట్టెలు లేనందునగదా (ఈ మాట చెప్పెనని) తమలో తాము ఆలోచించుకొనుచుండిరి. యేసు ఇది ఎరిగి అల్పవిశ్వాసులారా - మన యొద్ద రొట్టెలు లేవని మీరెందుకు ఆలోచించుకొనుచున్నారు? మీరింకను గ్రహింపలేదా? అయిదు రొట్టెలు అయిదు వేలందికి పంచిపెట్టినపుడు అదియైనను, ఏడు రొట్టెలు నాలుగు వేలమందికి పంచిపెట్టినపుడు ఎన్ని గంపెళ్ళు ఎత్తితిరో అదియైనను మీకు జ్ఞాపకము లేదా?"** (మత్తయి 16:6-10). అభిషేకము లేకపోయినట్లయితే పరిచర్యలేనట్లే. అభిషేకించబడని వ్యక్తిని దేవుడు ఉపయోగించుకొనడు (దేవుని పరిచర్య కొరకు). యెష్షయి కుమారులలో ఒకడిని అభిషేకించుటకొరకు సమూయేలును దేవుడు పంపించాడు. అతని కుమారులలో ఏడుగురు అభిషేకించబడలేదు. సమూయేలును వారిలో ఎవ్వరిని అభిషేకించుటకు దేవుడు అనుమతించలేదు. సందేహము లేదు వీరు బలవంతులు, యుద్ధ నైపుణ్యము గలవారు. కాని అభిషేకించబడలేదు. ఎలియాబు నిష్ణాతుడే గాని అభిషేకించబడలేదు. **"వారు వచ్చినపుడు అతడు ఎలియాబును చూచి నిజముగా యెహోవా అభిషేకించువాడు ఆయన ఎదుట నిలిచియున్నాడని అనుకొనెను"** (1 సమూయేలు 16:6).

<u>రెండవ రకము వ్యక్తులు :</u> వీరు సౌలు వలె గతాభిషేక అనుభవంగలవారు. సౌలు బలశాలి, ఇశ్రాయేలీయులందరిలో పొడగరి. శరీరసౌష్టవం గలవాడు. అంతేకాక యుద్ధ ప్రావీణ్యత గలవాడు. అయినప్పటికీ దేవుని చిత్తమునకు అవిధేయత చూపిన కారణాన దేవుడు అభిషేకించి తనకిచ్చిన స్థానాన్ని కోల్పోయాడు. ఇది చాలా విచారకరము. దేవుడిచ్చిన అధికారాన్ని, రాజ్యాన్ని మరియు రాజరికమును కూడా కోల్పోయాడు.

న్యాయాధిపతుల గ్రంథములో సంసోను అనే వ్యక్తిని చూడవచ్చు. ఫిలిష్తీయుల గుండెలను భయముగా మారిన వ్యక్తి (న్యా॥ 16:20). తన ప్రజలను విమోచించుటకు ఎన్నుకొనబడిన వ్యక్తి. అద్భుతమైన అభిషేకమును దేవుడు సంసోనుపై ఉంచాడు. ఇతడు కూడా ఆ అభిషేకమును కోల్పోయాడు. ఏ పని కొరకు ప్రత్యేకింపబడినాడో (నాజీరు చేయబడినాడో) దానినుండి తొలగింపబడినాడు. కంటి చూపును కోల్పోయాడు. శతృవుల చేతిలో బానిసగా మారిపోయాడు. దేవుని ఆత్మ తననుండి వైదొలగిపోయాడన్న నిజాన్ని గ్రహించలేకపోయాడు.

మూడవ రకానికి చెందినవారు : వీరు దేవుని యొక్క సంకల్పము చొప్పున పిలువబడి ఆయన ప్రజలకొరకు, ఆయన ఉద్దేశ్యమును నెరవేర్చుటకు అభిషేకింపబడినవారు.

**<u>ఉదాహరణకు దావీదు :</u>** తన అన్నలవలె బలవంతులు గాని యుద్ధశూరుడు గానికాదు. ఒక చిన్న గొఱ్ఱెల మందను కాచుకొనే పని అప్పగింపబడిన బాలుడు. అయినప్పటికీ దేవుని యొక్క అభిషేకము తన జీవిత గమనాన్నే మార్చివేసింది. తన స్థానాన్ని తన గమ్యాన్ని కూడా మార్చివేసింది. దావీదును గూర్చి స్వయంగా దేవుడే సాక్ష్యన్నిస్తున్నాడు (అపొ.కా. 13:23,24).

ఈ మూడు రకాలకు చెందినవారు కాక మరొక రకం వారున్నారు. వారెవరంటే దేవునిచేత అభిషేకించబడిన దైవజనులను శపించేవారు, అసహ్యించుకొనేవారు, వారిని అగౌరవపరచేవారు.

ఉదాహరణకు - గొల్యాతు ప్రఖ్యాతి గాంచిన యోధుడు. ఇశ్రాయేలు దేశమంతటిలో ఒక్కడు కూడా అతని ఎదుట నిలవజాలలేకపోయాడు. రాజైన సౌలుతో సహా. అయితే చిన్నవాడైన దావీదు మీద ఉన్న దేవుని యొక్క అభిషేకము యొక్క శక్తిని చనిపోయినంత వరకు కానలేకపోయాడు. కనుక దేవుని చేత అభిషేకించబడిన దైవజనుని గాని, అతనిపైనున్న అభిషేకాన్ని గాని తక్కువ అంచనా వేయకూడదు. చాలా జాగ్రత్త వహించాల్సి ఉంది. అభిషేకించబడిన దైవజనునిలోనుండి ప్రవహించు అభిషేకం విషయంలో ఎంత జాగురూకత కలిగియుండాలో ఈ లేఖనాల పరిశోధన ఆదారంగా మనం గ్రహించాలి.

# పుట్టా సురేంద్రబాబును అడ్డుపెట్టుకొని తప్పించుకోజూచిన ఓఫీర్



❒ వాదన ఓఫీర్ రాసిన పుస్తకంలో నున్న అసంబద్ధాలపైన

❒ వాటిలోనున్న తప్పొప్పులను తెలపాలంటే గ్రంథ పరిజ్ఞానముంటే చాలు! ఆ యా గ్రంథాలపై విశ్వాసముండి, వాటిలో చెప్పబడిన వాటిని నమ్మి, అనుసరించాల్సిన అవసరం లేదన్నది పలువురి క్రైస్తవుల, హైందవుల వాదన

❒ అయినా, ఓఫీర్ రాసిన పుస్తకంలో నిజాలుంటే వాటినెవరు అబద్ధాలుగా నిరూపించగలరు? ప్రతివాది పుట్టా సురేంద్రబాబైన, మరెవరైతేనేం? ఆలోచించాలి!

❒ ఇకపైనైనా ఇరుపక్షాలు దీనిపై ఏదో ఒకటి తేల్చాలని కోరుకున్న వారిలో ఇరుపక్షాలకు చెందినవారనేకులు.

వేదములు బ్రహ్మ ముఖోదిష్ఠములు అని నమ్మిన ఓఫీర్ క్రైస్తవులకు తన బోధల్లో ఏనాడైనా 'బ్రహ్మ' ఎవరో చెప్పారా అని ప్రశ్నిస్తున్న క్రైస్తవులున్నారు. అలాగే వేదాల్లోనూ దేవోక్తి ఉంటే పరిశుద్ధ గ్రంథంలో ఏమున్నాయో ఓఫీర్ చెప్పగలరా? రెండింట్లోనూ దేవోక్తులుంటే.. ఇక ఈ దేశస్తులకు పరిశుద్ధ గ్రంథమెందుకు?

'బ్రహ్మ' ఏ రకమైన దేవుడు? హోలీ బైబిల్ ప్రకటిస్తున్న దేవుడెవరు?యేసు ఎవరు? ఒక అజ్ఞానపు రచనతో ఇన్ని రకాల ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయన్నది ఓఫీర్ గ్రహింపకుండుట కడుశోచనీయం. రెండు గ్రంథాల్లోనూ చెప్పబడిన దేవుళ్లను గురించి ఓఫీర్ క్రైస్తవ లోకానికి ఏం చెబుతారన్నది పలువురి క్రైస్తవ పండితుల ప్రశ్న!

<u>ఫ్లాష్ :</u> ఎట్టకేలకు హిందూ ధర్మాచార్య ప్రతిష్టాన్ వారితో తన హైందవ క్రైస్తవం పుస్తకంపై చర్చకు సిద్ధపడ్డట్లు ఓ వీడియోను విడుదల చేసారు ఓఫీర్. కాని, ప్రతివాది ఎవరో తనకు ముందే తెలపాలనుట హాస్యాస్పదం! ఎందుకంటే వారు వేదాలపై విశ్వాసమున్న వారినే ప్రతివాదిగా నిలబెడతామన్నారని ఓఫీర్ ఓ వీడియోలో మాట్లాడారు. ఏం జరగనుందో వేచి చూడాల్సిందే!

ఆ వీడియోలోను ఆయనపై విమర్శలు చేస్తున్నవారిని దేవుడేదో చేసేస్తారన్న భయాన్ని కలిగింపజూసారు ఓఫీర్. తన పై విమర్శలు చేసేవారిని కొట్టకండనీ తన శిష్యులతో సూచించారు / హుకూం జారీచేసారన్న విధంగా ఉన్నాయి ఆ వీడియోలో ఆయన మాటలాడిన మాటలు. అలాంటి బెదిరింపులకు భయపడేవారు అసలు విమర్శలేచేయరన్న చిన్నపాటి ఇంగితజ్ఞానం ఆయనకుందాయని దాన్ని చూసిన పలువురు చర్చించుకొంటున్నారు.

ఎలాంటి బెదిరింపులకైనా, పనికిమాలిన శాపాలకైనా బెదిరేవారంగామని మరోసారి తెలియజేస్తున్నాం. ఓఫీర్ రాసిన రాతల్లో లొసుగులు మరింత తేటతెల్లం చేస్తాం. ఆయనెంత అజ్ఞానంతో కూడిన రచనలు చేసారో తెలుపుతారు.. తెలిపేందుకు వెనుకాడరు 'క్రైస్తవనాడు' కుటుంబాలు అన్న సాక్ష్యం ఇస్తున్న అనేక సహోదరుల నమ్మకాన్ని ఒమ్ముచేయమని ఈ సందర్భాన తెలియజేస్తున్నాం. **(మిగతా 6లో)**

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

❀ పురాతన గ్రీసు దేశంలోని స్పార్టా నగరంలో 30 ఏళ్లు దాటినా పెళ్లికాని పురుషులు ఓటు హక్కు కోల్పోయేవారు.


❀ శబ్దం శూన్యంలో కన్నా స్టీలు వాహకాల ద్వారా 15 రెట్లు వేగంగా పయనించగలదు.

❀ అమెరికా జాతీయపక్షి 'బాల్ ఈగిల్. కానీ దానికి బదులు నిప్పుకోడిని తమ దేశ జాతీయపక్షిగా ఎంచుకొని ఉంటే బాగుండేదని ఆ దేశ మాజీ అధ్యక్షుడు బెంజిమిన్ ఫ్రాంక్లిన్ అనేవాడు.

❀ క్రీ.పూ. 1766 నాటికే చైనీయులు కంచుకత్తులు వాడేవారు.

❀ సూర్యుడి గమన వేగం ఆధారంగా లెక్కిస్తే సంపూర్ణ సూర్యగ్రహణంలో ఆఖరు దశ ఎప్పుడూ 7 నిమిషాల 58 సెకన్లకు మించి ఉండదు.


❀ రోజ్(గులాబీ పువ్వు) అనే పదాన్ని షేక్స్పియర్ తన రచనల్లో 50 సార్లుకు పైగానే ఉదాహరించాడు.





❀ రోదసీలోకి వెళ్లిన వ్యోమగాములు రెండు అంగుళాల మేర ఎత్తు పెరుగుతారు. వెన్నుపూసలో ఉండే కార్టిలేజ్ భార రహిత స్థితిలో వ్యాకోచించడమే ఇందుకు కారణం.

❀ కోళ్లంటే ఇష్టపడటాన్ని అలెక్‌ఫోఫీలియా అంటారు.



❀ లియొనార్డో డావిన్సీ తల్లి కాటేరినా ఒక వ్యవసాయ కూలీ.



❀ భూమ్యాకర్షణ శక్తి అధికంగా ఉండేచోట గడియారాలు నెమ్మదిగా తిరుగుతాయి.

❀ ఒలింపిక్స్‌కు అతిథ్యమిచ్చి ఒక్క బంగారు పతకం కూడా సాధించేలేక పోయిన ఏకైక దేశం కెనడా.



❀ ప్రాచీన ఇంగ్లీష్ ప్రమాణాల ప్రకారం 'ఒన్ మూమెంట్' అంటే ఒకటిన్నర నిమిషం అని అర్థం.

❀ జీవరాశి మొత్తంలో వెల్లకిలా పడుకొని నిద్రపోగల ఏకైకజీవి మనిషి మాత్రమే.

❀ ఏటా ప్రపంచవ్యాప్తంగా ఎర్రరంగు వాహనాలే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయని ఒక అధ్యయనం.




❀ యూరప్‌లో కాఫీని ఒకప్పుడు 'అరేబియన్ వైన్' అని పిలిచేవారు.

❀ భూగర్భంలోకి తవ్వుకుంటూపోతే ఒక్కొక్క కిలోమీటర్‌కి 20 డిగ్రీల సెల్సియస్ మేర ఉష్ణోగ్రత పెరుగుతుంటుంది. భూమి కేంద్రభాగంలో 3,870 సెల్సియస్ వేడి ఉంటుందని అంచనా.

❀ థాయ్‌లాండ్‌లో గాలిపటాలు ఎగరేయటం ఒక ప్రొఫేషనల్ క్రీడ.



❀ ప్రపంచ వ్యాప్తంగా ఏటా సుమారు 72 మిలియన్ టన్నుల అరటి పండ్లు పండిస్తున్నారని అంచనా.





❀ మనం పీల్చుకునే ఆక్సిజన్‌లో 25 శాతం వరకు మెదడే ఉపయోగించుకుంటుంది.

# క్రైస్తవ, ముస్లిం నాయకుల సంఘటితం!

**(మొదటిపేజీ తరువాయి)** విజయనగరంలోనున్న క్రైస్తవ, ముస్లిం, జైన, సిక్కు తదితర మైనారిటీ వర్గాలన్నీ ఒకే తాటిపైకి రావాల్సిన అవసరముందన్నారు. అందుకోసం ప్రతి వర్గం నుంచి నాయకులతో ఓ వేదిక ఏర్పడాలని భావించారు. మనకు ప్రభుత్వపరంగా, ఇతరనేక విధాలుగా ఎదురయ్యే ప్రతి సమస్యను ఆ వేదిక ద్వారానే ఎదుర్కోవాలని అందుకోసం ఓ పోరాట సమితిని రిజిష్టర్ చేయాలన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేసారు. ఏదేమైనా మనమంతా ఇలా కూడుకోవడం రాష్ట్రంలో ఇదే ప్రథమం.. ప్రజోపయోగ కార్యక్రమాలు నెరవేర్చడంలోను మన ఐక్యత రాష్ట్రంలో ప్రథమంగానే ఉండాలన్న బలీయమైన కోరిక నాడా సదస్సులో పాల్గొన్న క్రైస్తవ, ముస్లిం నాయకులు కనబరచారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్. వేదికపై క్రైస్తవ, ముస్లిం నాయకులు

## తెలంగాణకూ పాకింది!

తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో ముస్లిం నాయకులు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసారు. ఆ విందుకు సంగారెడ్డిలో సేవచేస్తున్న పాస్టర్ ఎ.ప్రేమ్‌కుమార్ ఆహ్వానించబడ్డారు. ఆయనకు విజయనగరంలో జరిగిన సదస్సు విషయాలు 'క్రైస్తవనాడు' ద్వారా చేరడం వల్ల ఈ సంగతుల్ని తనకివ్వబడిన సమయంలో ఆయన ప్రస్తావించారట. దానికి ముస్లిం మత పెద్దలెంతో సంతోషించారని, తప్పకుండా మనమంతా ఈ జిల్లాలో అలాంటి ఐక్యవేదికను ఏర్పాటు చేసుకుని కలిసికట్టుగా ముందుకు సాగుదామన్నారని తెలిసింది. వయసులో చిన్న వాడవైనా మంచి సలహా ఇచ్చావని పాస్టర్ ప్రేమ్ కుమార్‌ను ముస్లిం పెద్దలు అభినందించారని 'క్రైస్తవనాడు'కు తెలిసింది. దానికాయన స్పందిస్తూ ఈ ఆలోచన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లాలో ప్రముఖ క్రైస్తవ నాయకులు 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ ఆలోచనలో పురుడుపోసుకుందని దాని ఫలితంగా అక్కడి క్రైస్తవ, ముస్లి నాయకులు ఏకమై ఓ సదస్సు నిర్వహించారని తెలిసిందన్నారు. దాన్నే మీతో ఇలా పంచుకున్నానని ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం పెద్దలకు పాస్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.



బ్రదర్ ఎ.ప్రేమ్ కుమార్

విజయనగరంలో ప్రముఖ క్రైస్తవనాయకులు 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ మొదలుపెట్టిన ఈ ఐక్యతా వేదికలు తెలుగు రాష్ట్రాల్లో మరెన్ని జిల్లాలకు పాకనుందో వేచిచూడాల్సిందే అంటున్నారు పలువురు క్రైస్తవులు మరియు ముస్లింలు.



బ్రదర్ హబీబ్



అబ్దుల్ రోఫ్



బ్రదర్ మాసలామణి



రెవ.ఎం.ఎ.నాయుడు

# బిషప్ ఎం.మోహనరావు దంపతుల ప్రార్థనలతో సంఘ ప్రతిష్ఠ!




**(మొదటిపేజీ తరువాయి)** సంఘ కాపరి అబ్రహాం సాక్ష్యమిస్తూ - నిర్మాణ విశేషాలను తెలుపుతూ బిషప్ ఎం.మోహనరావు అందించిన సహాయాన్ని మరువలేమన్నారు. ముగింపు ప్రార్థన 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు చేసారు. బిషప్ ఎం.మోహనరావు ప్రేమించి ప్రోత్సహించడమే నాడు 'క్రైస్తవనాడు' ఎడిటర్ ప్రార్థన చేసేందుకు కారణమైంది. అందరికీ చక్కని ఆతిథ్యమిచ్చిన పాస్టరు కుటుంబీకులను గురించి అందరూ ప్రార్థించారు.



***ఆ వెంటనే పరిసర గ్రామాల్లో సువార్త చేసేందుకు వెళ్లిన బిషప్ ఎం.మోహనరావు దంపతులు మరియు వారి సంఘస్తులు***


సంఘాన్ని ప్రారంభించి, వాక్యమందించి, అందరిని పలుకరించి వారి క్షేమ సమాచారాల్ని తెలుసుకుని, దానికి తమ స్పందనా వారికి తెలిపి బలపరిచి.. ఆ వెంటనే సువార్త చేసేందుకు పరిసర గ్రామాలను దర్శించారు బిషప్ ఎం.మోహనరావు మరియు వారి సంఘస్తులు. అలా వెల్తున్నప్పుడు ఆ యా గ్రామాల్లో వారు ఇంతకు మునుపే నిర్మించి ఇచ్చిన సంఘాల పాస్టర్లు, విశ్వాసులు వారిని ఆప్యాయంగా పలుకరిస్తూ దేవునికి స్తుతులు చెల్లించారు. సువార్త లోనూ పాల్గొన్నారు. ఇప్పటివరకు తమ సంస్థ తరపున బిషప్ ఎం.మోహనరావు సుమారు 42 పైబడి చర్చి నిర్మాణాలు గావించారని తెలిసింది. అలా నిర్మాణాలు చేస్తూ.. సువార్తలు జరుపుతూ.. విశాఖలో జరిగే ప్రతీ ప్రార్థనా సభలు సమావేశాలకు తమవంతు సహకారమందిస్తారు బిషప్ ఎం.మోహనరావు అంటారు విశాఖ పాస్టర్లు, విశ్వాసులు.



**పరిసర గ్రామాల్లో సువార్త ప్రకటిస్తున్న బిషప్ ఎం.మోహనరావు మరియు వారి సంఘస్తులు**

# ఊరును కలచివేసి.. కదిలించిన విషాదం!

**◆ ఉత్తరాంధ్ర బాప్టిస్ట్ నాయకులు టిడియస్ కుమార్ అల్లుడు నవీన్‌బాబు హఠాన్మరణం!**




**(మొదటి పేజీ తరువాయి)** ఊరి జనాన్ని అంతగా ప్రభావితం చేసిన నవీన్ బాబు పెద్ద పేరొందిన సేవకుడూ కారు.. రాజకీయ నాయకుడూ కారు. కాని, అంతగా జనాల హృదయాల్ని దోచుకున్న విధానం ఒకింత ఆశ్చర్యపరిచింది మమ్మల్ని అన్నారు సేవకులు, నాయకులు. జీవిస్తే అలానే జీవించాలి ప్రజలకు గుర్తుండిపోవాలన్నారు. ఇంకొందరైతే నవీన్‌బాబు అందరికీ తలలోనాలుకలా ఉండేవారని, పెద్దలు ఎదురైతే ఎంతో వినయంగా నమస్కరిస్తూ ప్రక్కకు తప్పుకుపోయేవారని చెప్పుకున్నారు. చిన్నా పెద్దా అందరితో కలుపుగోలుగా ఉంటూ ఆప్యాయంగా పలుకరించే వారని నవీన్‌బాబుని గురించి సాక్ష్యమిచ్చినవారే అందురూ!

ప్రభువునందు నిద్రించిన నవీన్‌బాబు కుటుంబాన్ని దేవుడు అన్ని విధాలా కాపాడాలని, తోడై నడిపించాలని వేడుకున్నారు. ఆయన విడిచి వెళ్లిన కుటుంబాన్ని, ఆయన శ్రీమతిని, ఇద్దరు బిడ్డల్ని ప్రభువు అన్ని విధాలా కాపాడుతూ కలకాలం సాకాలని కోరుకున్నారెందరో క్రైస్తవేతరులు, సేవకులు, విశ్వాసులు.



రెవ.వి.విజయ్ కుమార్

ఉత్తరాంధ్రలో బాప్టిస్ట్ నాయకుల్లో గుర్తింపు పొందిన, సంఘానికి వెన్నుదన్నుగా ఉన్న టిడియస్ కుమార్ ఇంట జరిగిన ఈ విషాదాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారు. ఇక వారెలా జీర్ణించుకొంటారోనని ఆయన కుటుంబీకులు, బంధువులు, స్నేహితులు, పాస్టర్లు, విశ్వాసులు, నాయకులు తమ బాధను వ్యక్తపరచారు.

ఏదేమైనా నాడు కూటమిని జరిపిన టిడియస్ కుటుంబీకులు తమ బాధను మనసులోనే ఉంచుకుని నవీన్‌బాబు జ్ఞాపకార్థాన్ని అందరికీ గుర్తుండుపోయేలా జరిపారు. కార్యక్రమంలో రెవ.కులపతి (తునిలో నాసా సంస్థ అధినేత డా.ప్రేమదేస్ అల్లుడు), రెవ.వింజమూరి విజయకుమార్ (సిబిసియన్‌సి అధ్యక్షులు), బ్రదర్ జాన్ (తుని), రెవ.డా.జాన్‌పాల్ (సబ్బవరం), రెవ.డేనియల్ గాంధి (సీనియర్ బాప్టిస్ట్ పాస్టర్) తదితరులు వేదికనలంకరించారు.. తమవంతుగా నవీన్‌బాబుని గురించి సాక్ష్యమిస్తూ కుటుంబానికి ఆదరణ కలిగించే మాటలతో ఓదార్చారు. రెవ.స్వరూప్ బాబు ప్రసంగించారు.



నవీన్ బాబు కుటుంబం కోసం ప్రార్థిస్తున్న రెవ.డా.జాన్‌పాల్ మరియు తదితరులు



**బాప్టిస్ట్ సంఘపెద్దలు, సిబిసియన్‌సి నాయకులు, మాకు హితులు శ్రీ టిడియస్ కుమార్ గారింట జరిగిన ఈ విషాదం మమ్మల్ని ఒకింత ఆశ్చర్యానికి గురిచేసింది. చిన్న వయసులోనే కీ.శే.పెయ్యల నవీన్‌బాబు ప్రభువునందు నిద్రించడం ఆ కుటుంబానికి తీరని లోటు. కీ.శే.పి.నవీన్‌బాబు లేని లోటు ఆయన శ్రీమతి దేజి స్మిత గార్కి చెప్పలేనంత విషాదాన్ని కలిగిస్తుందనుట నిర్వివాదం. అయినా, ఆమె కూటమి జరిగేనాటికే పరిస్థితుల్ని అవగాహన చేసుకున్న ధీశాలిగా కనబడి.. నిలబడ్డారు. కీ.శే.నవీన్ బాబు ప్రతిరూపాలుగా దేవుడు తనకిచ్చిన ఇద్దరు బిడ్డల్ని ప్రభువునందు ఉన్నతంగా పెంచడమే తనకున్న ఏకైక లక్ష్యం అన్న విధాన నాడు ఆమె కనబడ్డారు. దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు నామములో వారికన్నివిధాలా తోడై ఉండి నడిపించాలని కోరుకుంటున్నాం.**

**- 'క్రైస్తవనాడు' కుటుంబాలు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.**

## బైబిల్ చదువుతోబాటు ఆంధ్రా యూనివర్సిటి బిఎ డిగ్రి!



మరనాత వేదపాఠశాల (విశాఖ) వారు బైబిల్ విద్యతోబాటు బిఎ చదివే అవకాశాన్ని విద్యార్థులకు కల్పిస్తున్నారు. బైబిల్ (బిటిహెచ్) డిగ్రీతోబాటు విశాఖలోనున్న ఆంధ్రాయూనివర్సిటీవారి బిఎ డిగ్రి పొందే అవకాశాన్ని కల్పిస్తున్నందుకు విశాఖ పరిసరజిల్లాల క్రైస్తవులు సంతోషపడుతున్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకై సహాయసహకారాలు అందించేందుకు తానెల్లప్పుడూ సిద్ధం అన్న సాక్ష్యం కలిగున్న రెవ.శిరిపురపు సైలస్ ప్రకాష్ తర్ఫీదులో విద్యార్థులు శిక్షణ నొందుట వారి భావిజీవితానికెంతో మేలుకరంగా ఉంటుందన్న అభిప్రాయాన్నీ వ్యక్తం చేస్తున్నారు.

శిక్షణ పొందండి! శిష్యులనుగా చేయండి!!

మరనాత వేద పాఠశాల - విశాఖ

మరనాత విశ్వాస సమాజపు పరిచర్య




'దైవసేవ-దేశసేవా తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్పసువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగువారికి చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!! అందుచేతనే స్వయాన ప్రభువువారే "కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు" అని వాపోయారు.

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు ఆయన పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 33 సం॥ల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

నిర్వహించుకోర్సు: 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సం॥లు (4 సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th) మూడు సం॥లు (6 సెమిస్టర్లు)
3) Dual Degree Courses (B.Th & B.A) మూడు సం॥లు (6 సెమిస్టర్లు)

అర్హతలు :- రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥పైన వయస్సు గలవారు

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.

స్త్రీలకు ప్రత్యేక వసతి

భోజనము, వసతి : ఉచితం, బోధనా భాష : తెలుగు



Maranatha Veda Patasala, Visakha (2015-16)

ప్రత్యేకతలు

ఉన్నత విద్యార్హతలు, వాక్య పరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపక బృందం మరియు వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము.

వివరములకు:
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A)
డైరెక్టర్, మరనాత వేద పాఠశాల
50-43-9, పి&టి కొలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్: 9848124651, 9949590555, 8897884111
maranathavisakha@gmail.com, silasindia@gmail.com



## పుట్టా సురేంద్రబాబును అడ్డుపెట్టుకొని తప్పించుకోజూచిన ఓఫీర్

(4వ, పేజీ తరువాయి) అలాగే ఇంతకుముందు మా రాతల్ని బట్టి 'క్రైస్తవనాడు'ను శపించినవారు ఎంత భంగపాటు పడ్డారో 'క్రైస్తవనాడు'ను చదువుతున్నవారందరికీ తెలుసు. అందుకు ఓఫీర్ మినిస్ట్రీస్ కూడా చేరింది. ఆ సంగతి గత పేపర్లోనే రాసాం. అదేదనగా – వాట్సప్ చాటింగ్‌లో పత్రిక మూసుకోవాల్సి వస్తుందన్నారో ఓఫీరిస్టు. పత్రిక మూతపడలేదు కాని, వారెన్నో ఏళ్లగా క్రైస్తవ టివి చానల్లో బోధించే బోధలే ఆ చానల్లో అనూహ్యరీతిన ఆగిపోయాయి. 'క్రైస్తవనాడు' మాత్రం అలాంటి శాపాలకు అతీతంగా సాగుతూనే ఉంది.. ఉంటుంది. అందుక్కారణం – ప్రతిదినం దేవుని మాటలనుబట్టి మమ్మల్ని మేము సరిచేసుకుంటున్నామని సవినయంగా తెలియజేస్తున్నాం. మా రాతలెట్టివో మా జీవితాలట్టివే అని ఇంతకుముందు అనేకసార్లు ప్రచురించినట్లే మరోసారి తెలుపుతున్నాం. దాన్నిబట్టే దేవుడు మా కుటుంబానికో మంచి సాక్ష్యమిచ్చారు. ఇటువంటి సాక్ష్యాలుగలవారెందరో క్రైస్తవుల్లో ఉన్నారు. వారందరూ వాక్యం ద్వారా ప్రతిదినం తమ్ముమనుతాము సరిచేసుకొనేవారేనని సవినయంగా తెలుపుతున్నాం. దేవుడిచ్చిన ఆ సాక్ష్యాన్ని నిలబెట్టుకొనేందుకే అహర్నిశలు ప్రయత్నిస్తుంటాం. అందుకు మాకు దేవుడే తోడు.. 'దేవునికి స్తోత్రము'. మాకు వ్యక్తిగతంగా ఎవరిపైనా ద్వేషాలుండవని ఈ సందర్భంలోనూ మరోసారి తెలియజేస్తున్నాం. అలాగే ఎవరు చేస్తున్న పరిచర్యలైనా ఆగిపోవాలని మేము కోరం. అందుకు కారణం – పరిచర్య దేవునిది అని ఎరిగినవారం. వ్యక్తిగతంగా తప్పులుంటే సరిచేసుకుంటారని లేఖనానుసారంగా హెచ్చరిస్తూ రాస్తుంటాం. అలా మార్చుకున్నవారు తెలుగురాష్ట్రాల్లో ఉన్నారు. ఆ యా వివరాలు వీలునుబట్టి తెలియజేయగలం – **బ్రదర్ వైకెయార్.**

## ఆలివర్ రాయి నేతృత్వంలో రాష్ట్రస్థాయి సదస్సు





**(మొదటిపేజీ తరువాయి)** దాన్ని మనం సంఘటితంగా ఎలా ఎదుర్కోవాలన్న దానిపై చాలామంది రకరకాలుగా చర్చించుకున్నారు. మాట్లాడిన పెద్దలూ అవే విషయాలను నొక్కి వక్కాణించారు.

**ఇదంతా ఎమ్మెల్సీ స్థానం కోసమే!**

ఆలివర్ రాయి క్రైస్తవ సంఘాల్లో తన ఉనికిని చాటుతూ తద్వారా ఎమ్మెల్సీ స్థానాన్ని పొందొచ్చు అని భావిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారన్న చర్చలూ అక్కడ జరిగాయి. అదే విషయాన్ని 'క్రైస్తవనాడు' ఆయన దృష్టికి తీసుకెళ్లింది. దానికాయన ఇలా అన్నారు – నేను అధికార పార్టీ తెలుగుదేశానికి చెంది ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించలేదు. అందుకు సంబంధించిన ఏ క్రైస్తవ కార్యక్రమాన్నీ చేయలేదు. అలాగే ప్రతిపక్ష పార్టీ వైయస్సార్‌సిపికీ అనుబంధంగా ఏ కార్యక్రమాన్నీ చేయట్లేదు. తటస్థంగా ఉంటూ నాకు చేతనైనంత మట్టుకు క్రైస్తవ సమాజానికి మేలు చేస్తున్నా.. చేస్తూనే ఉంటా! నా గురించి ఎవరెలాంటి అభిప్రాయం వ్యక్తం చేసినా నాకనవసరం. ఒకవేళ అదే జరిగి ఏదో పార్టీ నన్ను ఎమ్మెల్సీ చేసిందనుకోండి.. నేను క్రైస్తవ్యానికి మరింత మేలు చేస్తానా.. చెయ్యనో అనేకమందికి తెలుసంటూ ముగించారు. ఇప్పటికే ఆయన అనేకరకాలుగా పాస్టర్లను, విశ్వాసులను సహాయసహకారాలతో బలపర్చారని నాడు పాల్గొన్న పాస్టర్లు ఆయన గురించి సాక్ష్యమిచ్చారు.

ఏదేమైనా రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవ్యానికి మేలు జరగాలంటే అందరం సమిష్టిగా కృషి చేయాల్సిందే! అందుకు అన్ని జిల్లాల నాయకుల్ని కలుపుకుని వెళ్లే సమర్థతగలవారెందరో లేవాల్సిందే నన్నది నాడందరి అభిప్రాయంగా కనబడింది.

## చాకిరేవు

-ఎడిటర్

### వీళ్లా కోటీశ్వరులు ! (ముష్టివాళ్లు కారా?!)

అనాధ పిల్లల్ని పోషిస్తున్నామంటూ స్వదేశీ విదేశీ దాతల్ని బురిడీ కొట్టిస్తున్నవారు లేరా? తమ పిల్లల్ని కార్పొరేట్ స్కూల్స్ ఆపై విదేశాల్లో చదివిస్తూ.. ఏ పిల్లల్ని అయితే దాతలకు చూపి దండుకొంటున్నారో (ఓ రకంగా ముష్టెత్తుకుంటున్నారో) ఆ పిల్లల్ని మాత్రం గవర్నమెంట్ స్కూల్స్‌లో చదివిస్తున్న వారు లేరా? అలా దండుకున్న సొమ్ముల్లో అత్యధిక శాతంతో విలాసవంతంగా బతికేందుకు అవసరమయ్యే వస్తువాహనాదులను, స్థలాలు, పొలాలుకొంటూ 'పోతున్న' వారు లేరా?అలాంటి వారందరూ కోటీశ్వరులా?!

### వీళ్లూ కోటీశ్వరులేనా?! (మోసగాళ్లు కారా?!)

తమ ఇష్టానుసారమైన పేర్లను సంఘాలకు(?) పెడుతూ.. విశ్వాసుల్ని ఆకట్టుకొనేందుకు రకరకాల మంత్ర తంత్ర గారడీ విద్యల్లాంటివి ప్రదర్శిస్తున్న వారు సేవకులా? తమకనుకూలమైన వారిచే తమ గురించి, తమకున్నవరాలు(?) గురించి విపరీత ప్రచారాలు చేయిస్తున్నవారు లేరా? వాటికి ప్రభావితమైన విశ్వాసుల్ని ప్రలోభపెడుతూ.. వారిచ్చే సొమ్ములతో 'తమకోసం, తమ కుటుంబాలకోసం' సొంత సామ్రాజ్యాలను నిర్మించుకొంటున్నవారు సేవకులా? అందుకోసం ఎకరాలకు ఎకరాలు స్థలాలు కొనాలంటూ మరింత సొమ్ములు కావాలని నిర్లజ్జగా అడుక్కొంటూ.. దేవుని పేరటే 'తమకోసం' ఆస్తులు పోగేసుకుంటూ'పోతున్న' వారూ కోటీశ్వరులేనా?! ఆలోచించాలి! యేసు శిష్యులైనా, పౌలు అయినా వీరిలా చేయలేదన్న సంగతిని వీరికి కానుకల పేరుతో తమ కష్టార్జితాన్ని సమర్పిస్తూ పోగొట్టుకొంటున్నవారు గమనించుకునేదెప్పుడు? అలాంటి మోసగాళ్లబారినుండి తమకున్న చరస్థిరాస్తులను విశ్వాసులు కాపాడుకునేదెప్పుడు? నిజమైన సేవకు సహకరించేదెప్పుడని దేవుని మాటల సారాంశాన్ని ఎరిగిన వారు హెచ్చరిస్తున్నారు. విశ్వాసులు ఇకపైనైనా కళ్లు తెరవాల్సి ఉంది. దేవుని ఉద్దేశాలను తెలుసుకునేందుకు 'పరిశుద్ధ గ్రంథం' పరిశీలించి చదవమని దేవుడే చెప్పుకున్నారన్నది ఎరగండి. అలా ఎరుగుతున్న వారిని ఎవరూ మోసం చేయలేరు.. వారూ ఎవర్నీ మోసం చేయరు.

విశ్వాసుల్ని బురిడీ కొట్టిస్తూ కోట్లకు పడగలెత్తినవారు నడిపే సంఘాల్లో.. మొదట్నుంచీ ఉన్న బీదలు, మధ్యతరగతి వారు, అప్పర్ మిడిల్‌క్లాస్ వారు ఇప్పటికీ అలానే ఉన్నారా? లేక ఎదిగారా అన్నది ఓ ప్రశ్న. కాని, ఆ యా బోధకులు మాత్రం ఎవరూ ఊహించనంత 'స్థితి'కి ఎదిగిపోయారన్నది కంటికి కనబడే నిజం. అవునా కాదో ఆ యా సంఘాల్లోనున్న వారే పరిశీలించుకుంటే వారికిట్టే తెలిసిపోతుంది. ఇది వాక్యంలో పట్టున్నవారు చెబుతున్న మాట.

విశ్వాసులూ! మీ కష్టార్జితం మోసగాళ్లకు ఆస్తులుగా మార్పు చెందకుండేట్లు చూసుకోండన్నది వాక్యంలోపట్టున్న పలువురి హితవు. మీ కష్టార్జితం నిజసేవకులెవరో పరిశీలించి వారికిస్తే సేవకు ప్రోత్సాహకులై మీరూ దీవించబడతారన్నది ఎరగండనీ వారు చెబుతున్నారు. ఏమంటారు? ఆలోచించాలి!



Raj 'n' Raj's Charitable Trust
Regd. No. : 297/2016

రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016

మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com
Email : rajnrajscharitabletrust@gmail.com

సంఖ్యాకాండము 21:4-9 వరకు వ్రాయబడిన వాటిలో...

**● దేవుడు 'సర్ప' రూపాన్నే ఎందుకు చేయమన్నారు?**

**● అందుకు 'ఇత్తడి' నే ఎందుకు వాడమన్నారు?**

తెలుసుకోవాలంటే జాయ్ చెరియన్ గారు వ్రాసిన ఈ ఆర్టికల్ చదవాల్సిందే! - ఎడిటర్



# ఇత్తడి సర్పము

డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

ఇశ్రాయేలీయులు తమ అరణ్య ప్రయాణమువలన కలిగిన ఆయాసమునుబట్టి సొమ్మసిల్లి దేవునికిని మోషేకును విరోధముగా సణుగగా దేవుడు తాపకరమైన సర్పములను ఆ సణుగుచున్న ప్రజలలోనికి పంపెను. కనుక అవి వారిని కరవగా ఇశ్రాయేలీయులలో అనేకులు చనిపోయారు (సంఖ్యా. 21:4-5). మన జీవితములలోను మనకు కలుగు కొన్ని సమస్యలనుబట్టి బహుగా కలవరపడి సొమ్మసిల్లిపోతాము. కొందరు ఇట్టి పరిస్థితులలో తమ జీవితములపై ఆశలు పోగొట్టుకుంటారు. మరి కొందరు తమకు కలిగిన పరిస్థితులనుబట్టి దేవుని లేదా ఇతరులను నిందిస్తారు.

అట్లుకాకుండ మన జీవితములో కలుగు సమస్యలలో మొదటిగా మన హృదయములను కలవరపడనియ్యకూడదు (యోహాను 14:1).

రెండవదిగా దేవునిలో మనము ధైర్యము తెచ్చుకోవాలి (యోహాను 16:33). మూడవదిగా దేవుడు ఎంతటి గొప్ప సమస్యనైనను పరిష్కరించునని విశ్వసించి దేవునికి మొఱ్ఱపెట్టి ప్రార్థించాలి. బైబిలు అంతటిలోను దేవుని ప్రజలు మార్పునొంది దేవునికి మొఱ్ఱపెట్టగా ఆయన వారి అన్ని సమస్యలను పరిష్కరించెనని మనము చదువగలము (కీర్తనలు 107:4-7, 107:10-13, 107:17-20, 107:25-30).

ఇశ్రాయేలీయులు దేవునికి మోషేకును విరోధముగా సణుగుటనుబట్టి వారిలో అనేకులు చనిపోయిరి కాని వారు తదుపరి తమ తప్పిదమును ఒప్పుకొని తమ పక్షమున దేవుని వేడుకొమ్మని మోషేతో మనవిచేయగా మోషే దేవుని ప్రార్థించాడు.

తదుపరి మోషే దేవుడిచ్చిన ప్రణాళిక ప్రకారము ఒక ఇత్తడి సర్పము చేయించి స్తంభముపై పెట్టగా, సర్పపు కాటు తిని ఇక చావనైయున్న ప్రతివాడు ఇత్తడి సర్పమును నిదానించి చూచినందున వారు దేవునికి విరోధముగాను, మోషేకు విరోధముగాను సణిగిన పామునకై మొదట పాపపరిహారము పొందారని, అందునుబట్టి వారిక చావక బ్రతికిరి అని సంఖ్యాకాండము 21:8-9 వచనములు చదువునప్పుడు మనము గ్రహించాలి.

యోహాను 3:14 నందు యేసుక్రీస్తు ప్రభువు చెప్పిన మాటలనుబట్టి అరణ్యములో ఎత్తబడిన ఈ ఇత్తడి సర్పము యేసుక్రీస్తు సిలువలో వ్రేలాడుటను సూచించుచున్నదని మనము గ్రహించగలము. కనుక మనము మన పాపములను ఒప్పుకొని, వాటిని విసర్జించి మారుమనస్సు పొంది యేసుక్రీస్తును విశ్వసించునప్పుడు మనమును పాపక్షమాపణ, స్వస్థత మరియు నిత్య జీవమును పొందుతాము (రోమా 10:9-10, 1 యోహాను 1:9).

అరణ్యములో స్తంభముపై ఎత్తబడిన ఇత్తడి సర్పము యేసుక్రీస్తు సిలువకు ఛాయ స్వరూపముగా ఉందనుటకు దిగువ వివరములు కూడ రుజువుపరచగలవు.

1. అరణ్యములో స్తంభముపై ఎత్తబడిన ఇత్తడి సర్పము ఏ మానవుని కాటువేయలేదు. అది ఆకారములో సర్పమువలె ఉన్న ఇత్తడి. యేసుక్రీస్తు కూడ కేవలము ఆకారమందు మనుష్యుడుగా కనబడెను (ఫిలిప్పీ 2:8). కాని, ఆయన దేవునితో సమానుడు మరియు దేవుడునై యున్నాడు (ఫిలిప్పీ 2:6, యోహాను 1:1). ఏ మానవుడును పాపములో మరణించుట ఆయన కోరుటలేదు.

2. సర్పము మొదటిగా దేవునిచే శపించబడిన జంతువు (ఆది.కాం.3:1, 3:14). యేసుక్రీస్తు మన పాపములనుబట్టి సిలువ వేయబడెను అనగా ఆయన మన కోసము శాపమాయెను (గలతీ 3:14, ద్వితీ.కాం.21:22-23).

3. చావునకు లోనైన ఇశ్రాయేలు ప్రజలు ఇత్తడి సర్పమును నిదానించి చూచుటకై స్వస్థతనొంది బ్రతికిరి (సంఖ్యా. 21:9). క్రీస్తు కూడ సిలువపై మన రోగములను భరించాడు మరియు మనము స్వస్థత పొందుటకు సిలువలో గాయపరచబడ్డాడు (యెషయా 53:4-5, 1 పేతురు 2:24, మత్తయి 8:17).

4. ఇత్తడి సర్పమును చూచిన వారు స్వస్థత పొంది ఈ లోకములో కొంతకాలము బ్రతికారు. కాని యేసుక్రీస్తును చూచువారు నిరంతరము జీవిస్తారు (యోహాను 3:14-15).

5. సర్పపు కాటు తినిన ఇశ్రాయేలు ప్రజలు అరణ్యములో ఉండుటనుబట్టి స్వస్థత పొందుటకు వేరొక వైద్యము ఏదియు అరణ్యములో లేకుండెను. అలాగుననే మానవులు రక్షణ పొందుటకు యేసుక్రీస్తు కాక వేరొక మార్గమేదియు నేడు మానవులకు లేదు (అపొ.కా.3:16, రోమా 10:9-10).

6. ఇశ్రాయేలీయులు పాపపరిహారము మరియు స్వస్థత పొందుటకు దేవుని ప్రణాళికకు లోబడి దేవుని విశ్వసించి ఇత్తడి సర్పమును నిదానించి చూచారు. నేడుకూడ అట్టి దీవెనలు పొందుటకు యేసుక్రీస్తును విశ్వసించాలి (యోహాను 3:14-16, ఎఫెసీ 2:8-9).

7. నాడు ఇశ్రాయేలీయులు ఇత్తడి సర్పమును నిదానించి చూచి స్వస్థత పొందారు. కాని, ఈ స్వస్థత వారు ఏలాగు పొందాలో అది వారి కంటికి కనబడలేదు. అట్లు నేడు యేసు ద్వారా మనము పొందు రక్షణ కంటికి కనబడదు (మత్తయి 1:21, రోమా 1:16, కొలస్సీ 2:12-13).

8.స్తంభముపై ఉంచబడిన ఇత్తడి సర్పముద్వారా ఇశ్రాయేలు ప్రజలను దేవుడు తనతో సమాధానపరచుకొనెను. ఆలాగుననే దుష్క్రియలు చేయు మానవులు మారుమనస్సు పొందినప్పుడు దేవుడు సిలువద్వారా తనతో సమాధానపరచుకుంటాడు (కొలస్సీ. 1:20-21).

**1. ప్రశ్న : సంఖ్యాకాం. 21:5-9 వచనములలో మోషే ఇత్తడి సర్పము చేయించగా దేవుడు దానిని ఎందుచేత సర్పము రూపములో చేయించాడు?**

**జవాబు :** ఇందుకు మొదటిగా దేవుడు మానవుని తన మహిమగల స్వరూపములో సృష్టించుకున్నాడని మనము తెలుసుకోవాలి (ఆదికాం. 1:26). తదుపరి హవ్వ మరియు ఆదాము సర్పము యొక్క శోధనకులోనై తమ మహిమ శరీరము పోగొట్టుకొని తమకు తాము వారు దిగంబరులుగా ఉన్నట్లు గుర్తించారు (ఆదికాం. 3:7). అనగా ప్రస్తుతము మనము ఉన్నట్లుగా వారు మానవ స్వరూపములోనికి ప్రవేశించారు. ఆ తదుపరి వారిని భయము ఆవరించింది మరియు వారు దేవుని కుమారత్వము పోగొట్టుకున్నారు. దేవుడు యేసుక్రీస్తును ఈ లోకమునకు పంపినప్పుడు ఆయనను పాప శరీరాకారముతో పంపెనని రోమా 8:3లో చదువగలము. కనుక యేసు పరిశుద్ధాత్మ ద్వారా జన్మించినను ఆయనలో పాపము లేకున్నను ఆయన కూడ ఈ లోకములో పాప శరీర ఆకారములోనే జీవించెను. అనగా సర్పము శోధనకులోనై ఆదాము, హవ్వలు పొందిన "పాప శరీరాకారములో' అనగా ప్రస్తుతము మనము జీవించుచున్న పాప శరీరాకారములో యేసుక్రీస్తు ప్రభువు 33½ సం॥లు జీవించెను. కాని, ఆయనలో పాపము ఏమాత్రము లేకుండెను (2 కొరింథీ. 5:21, హెబ్రీ 4:15, 1 పేతురు 2:22).

అపొ.పౌలు మానవులందరు పాపము చేసియున్నారని మరియు వీరందరి పెదవుల క్రింద సర్పవిషమున్నదని రోమా 3:11-18లో వ్రాసియున్నాడు. ఇట్టి మానవులమైన మనపైయున్న శాపమును ఆయన సిలువలో తనపై మోసుకున్నాడు (గలతీ 3:3-16, ద్వితీ.కాం.21:22-23). కనుక యేసు పాపపు ఆకారములో జన్మించి మన పాప శాపములను సిలువలో మోసికొనినందున సంఖ్యాకాం. 21:5-9 మరియు యోహాను 3:14-15లో ఆయన సర్పముగా సూచించబడెను.

**2. ప్రశ్న : సంఖ్యాకాం. 21:5-9 వచనములలో మోషే ఇత్తడి సర్పము చేయించగా దేవుడు దానిని ఎందుచేత ఇత్తడితో చేయుమన్నాడు?**

**జవాబు :** పాతనిబంధనలో అన్ని బలులు యేసుక్రీస్తు సిలువ బలియాగమునకు సూచనగా ఉన్నవి (హెబ్రీ. 8:5). ఇట్లుండగా యాజకులు బలిపశువులను మొదట ప్రత్యక్ష గుడారముయొక్క ప్రవేశ ద్వారముయొద్ద ఉన్నట్టి ఇత్తడి బలిపీఠముపైన అర్పిస్తారు. దాని ఉపకరణములన్నియు ఇత్తడితో చేయబడినవి (నిర్గమ. 27:3). కనుక సంఖ్యాకాం. 21:8-9లో వ్రాయబడినట్లుగా మోషే సర్పమువంటి ప్రతిమను చేయించి స్తంభముమీద పెట్టెను. కాని, అది ఇత్తడితో చేయబడెను కనుక సర్పము ప్రతిమ యేసుసిలువ మరణమును సూచించగా, ఇత్తడికూడ ఆయన సిలువలో చేసిన సిలువ బలియాగమును సూచించుచున్నది.

**పాఠము :** మన జీవితములో కలుగు సమస్యలనుబట్టి దేవునిపై లేదా దేవుని సేవకులపై మరి ఏ దానిపైనను నిందలు మోపక యేసును విశ్వసించి ధైర్యము తెచ్చుకొని ఆయనను ప్రార్థించి సమస్యల పరిష్కారము పొంది జయజీవితము జీవించాలి. చివరిలో మోషే చేసిన ఇత్తడి సర్పమును ఇశ్రాయేలీయులు ఒక విగ్రహముగా నెలబెట్టి సుమారు 900 సంవత్సరములు దానికి దూపము వేయుచుండిరి. దానిని రాజైన హిజ్కియా భక్తుడు ఛిన్నాభిన్నము చేశాడు (2 రాజులు 18:4). కనుక సిలువ పేరట మనము విగ్రహారాధనలు చేయకుండ నేరుగా యేసుక్రీస్తును విశ్వసించి తండ్రియైన దేవుని ఆత్మతో సత్యముతో ఆరాధించాలి ( యోహాను 4:23).

# 'వెలుగు దూత' ఎవరు?

**(మొదటిపేజీ తరువాయి)** వాక్యవ్యతిరేక క్రియలను చేస్తున్న వారిని, వాక్యాన్ని వక్రీకరించి విశ్వాసుల్ని తప్పుదోవ పట్టించి మోసాలతో దోచుకొంటున్న వారిని నిలబెట్టి ప్రశ్నించే నైజంగలవారు. అలాగే, వారు చేస్తున్నది తప్పనీ చెబుతారు. ఇది ఆయన గురించి టూకీగా మాకు తెలిసిన సమాచారం. 'వెలుగు దూత యేసుక్రీస్తే' అంటున్నారు పాస్టర్ సామ్యూల్ తాటికొండ. దీనిపై మీ స్పందనా తెలపవచ్చు. అన్నింటినీ క్రోడీకరిస్తూ వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో పాఠకులకు అందిస్తాం.

వాక్యం కోసం ఆరాటపడే వారెప్పుడు దైవదీవెనలతో 'క్రమక్రమంగా' అభివృద్ధిచెందుతూనే ఉంటారు. వారేనాటికీ దిగజారరు. సాతాను సంబంధీకులు తక్కువ సమయంలోనే 'నరలోకాన' ఎదిగి'పోతారు'! వారు మరెన్నడూ కనబడరు. అందుకు క్రైస్తవ సంఘ చరిత్రలో రుజువులెన్నో!! కాబట్టి మనందరం వాక్యం (యేసుక్రీస్తు) ద్వారా 'క్రమక్రమాభివృద్ధి' పొందేందుకే ఇష్టపడదాం

- ప్రేమతో బ్రదర్ కనకరాజు.



యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (రాంనగర్, హైద్రాబాద్) వ్యవస్థాపకులు, క్రీస్తునందు సహోదరి డా.జాయ్ చెరియన్ గారు తమ సేవా జీవితంలో 25 ఏండ్లు ముగించుకొని దిగ్విజయంగా ముందుకు సాగుతున్నారు. ఎందరికో మాదిరిని చూపే జీవనంతో సంఘంలో, సమాజంలో మంచి సాక్ష్యాన్ని కలిగున్నారు. తమ సేవా జీవితంలో జరిగిన అనేక సంభవాలను వరుసగా ప్రతి మంగళవారం సంఘంలో అందరితో పంచుకుంటూ బలపరుస్తున్నారు. ఈ సందర్భాన వారికి మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. - సేవకులు, విశ్వాసులు. (తెలుగు రాష్ట్రాలు)

క్రీస్తునందు సహోదరి జాయ్ చెరియన్ గారి 25 ఏండ్ల సేవా జీవితంలో ముఖ్య ఘట్టాలు 'క్రైస్తవనాడు' ఆగస్టు ఎపరులో చోటుచేసుకోనున్నాయి. చదవండి.. చదివించండి. అందుక్కారణం - యధార్థంగా సేవలో వాడబడుతున్న వారిని దేవుడేవిధంగా వాడుకుంటారోనన్నది తెలుసుకునేందుకు, తమ సేవలను మలచుకొనేందుకు మిగతా వారికి అదో అవకాశం కాగలదన్న అనేకుల కోరికే! - ఎడిటర్.

( సవరణ : క్రీస్తునందు సహోదరి జాయ్ చెరియన్ గారి పరిచర్య వివరాలు మరికొన్ని సేకరించాల్సి ఉన్నందున జూలై పేపరు బదులు ఆగస్టు 16-31 'క్రైస్తవనాడు' ప్రత్యేక పేపర్లో *'యేసుతో నా పయణం'* అన్న శీర్షికన ఆ యా వివరాలు ఇవ్వనున్నాం.. గమనించగలరు.)



**ప్రొఫెసర్ పి.శామ్ కుమార్** 9 666 444 222
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో

**వాక్యాన్వేషణ** కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి.లో ప్రతిరోజు మధ్యాహ్నం 1:30 ని॥ లకు

**విదేశాల్లో తక్కువ ఖర్చుతో డాక్టర్ (యం.డి.) కోర్స్!**

**GOOD NEWS**

*For those who wants to study MBBS (MD) in Abroad*

***University tuition fee:*** Rs.17,30,000
(can be paid on installments)

***Course :*** 5 1/2 Years

***Admission Letters, visa, medical, embassy, ministry of external affairs documentation works and Flight Ticket:*** Rs. 1,00,000

*Scholarship will be given for merit students.*

Consultancy service charges Rs. 50,000 only

*Please contact for immediate Admission and more details:*
**+91 9866 060 731, 9963700488, 7680866877**

ADVT.

**MARANATHA THEOLOGICAL SEMINARY**
(Formerly known as 'Maranatha Veda Patasala' - Hyderabad)
(A Ministry of Maranatha Visvasa Samajam)
మరనాత థియొలాజికల్ సెమినేరి
హైదరాబాదు - HYDERABAD



**Dr. Nireekshana Kancharla**
Director - Maranatha Theological Seminary



**Rev. G. Moses Choudary**
Founder & President - Maranatha Visvasa Samajam

**Courses - Accredited by ATA**

| Course | Eligibility | Duration |
|---|---|---|
| Dip.Th | 10th Pass | 2 Years |
| B.Th | Inter Pass | 3 Years |

Education in both English & Telugu Medium
ఇంగ్లీషు & తెలుగులో బోధింపబడును

| M.Div Distance | B.Th/Any Recog. Degree | 3 Years |
|---|---|---|

(Accredited by CFNABS - USA)



MTS Students 2016 - 2017



MTS Faculty



MTS Library

- **Admissions are in Progress**
- అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి
- ఆసక్తి గల యువతి యువకులు అప్లికేషన్ నిమిత్తం రూ. 100/- పంపి పొందగలరు

Director / Dean
Maranatha Theological Seminary
12-7-133/81/21, Raghavendra Nagar
Kukatpally, Hyderabad - 500072
Ph: 90113 33464, 98497 46464
Email: mtshyd2016@gmail.com

**VOCATIONAL COURSES FOR WOMEN**
స్త్రీలకు ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులు

Painting Embroidery Computer Tailoring

ఆంధ్రా బాప్టిస్ట్ సంఘ చరిత్ర.. నిర్మాణ విశేషాలు ఆగస్టు ప్రత్యేక 'క్రైస్తవనాడు' పేపర్లో పాఠకులలకు అందించేందుకు ప్రయత్నిస్తాం - ఎడిటర్.

- సరికొత్త రూపు సంతరించుకున్న విశాఖ బాప్టిస్టుల తల్లి సంఘం!
- నెలల్లోనే అనూహ్య రీతిన జరిగిన నిర్మాణం!!
- విశాఖ సంఘ చరిత్రలో ఇదో రికార్డు!!!

# ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్ పున:ప్రతిష్ఠోత్సవము

**సంఘ చైర్మన్ రెవ.డా.బిషప్ కె.సుందర్ సింగ్ అకుంఠిత పట్టుదల, రాత్రనక, పగలనక తేడాలేకుండా నిరంతరం నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ.. ప్రతిష్ఠా కార్యక్రమ ఏర్పాట్ల వరకు సక్రమంగా జరిగించిన కన్‌స్ట్రక్షన్ కమిటీ కన్వీనర్ బ్రదర్ జి.శామ్ సుందర్ అహర్నిశ శ్రమ, ట్రెజరర్ పి.ఎస్.ఎబినేజర్ నిరంతర సహకారం, బ్రదర్ కె.అమర్‌పాల్ కృషి మరియు ఎక్సిక్యూటివ్ మెంబర్ల తోడ్పాటు వల్లే ఇది సాధ్యమైందంటున్న సంఘస్తులు. అందుకు సంబంధించిన చిత్రాలే ఇవి...!**







రిబ్బన్ కటింగ్‌తో సంఘ నిర్మాణాన్ని పున: ప్రతిష్ఠగావించిన దృశ్యాలు రెవ.డా.బిషప్ కె.సుందర్ సింగ్ దంపతులు



నిర్మాణ కమిటీ కన్వీనర్ జి.శామ్ సుందర్ కు బంగారు ఉంగరంతో సన్మానం



తొలిపలుకులు అందిస్తున్న చైర్మన్ రెవ.డా.బిషప్ కె.సుందర్ సింగ్



సంఘకాపరి రెవ.డా.కె.డేవిడ్ విక్టర్



సిరంపూర్ థియోలాజికల్ కాలేజీ డైరెక్టర్ ఇమ్మానుయేల్ మాత్యూ ను సన్మానిస్తున్న సంఘ పెద్దలు



చైర్మన్ రెవ.డా.బిషప్ కె.సుందర్ సింగ్ ను సన్మానిస్తున్న సంఘకాపరి



బ్రదర్ శామ్ సుందర్, ఎబినేజర్‌లను అభినందిస్తూ వారి సేవలను గూర్చి సంఘానికి తెలియజేస్తున్న బ్రదర్ కె.అమర్‌పాల్



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.